# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :52 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 16-04-2024 | పేజీలు:4 వెల: 2.00


## మద్దతు ధరలకు అనుగుణంగా కొనుగోళ్లు

ఖమ్మం,ఏప్రిల్15: గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడి తగ్గవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొనుగోలు చేస్తోంది. అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అం దుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అన్నారు.

## అప్పుడేమో దీక్షకు నో.. ఇప్పుడేమో సయ్యా?



హైదరాబాద్,కాలం ఎప్పుడు ఒకే విధంగా ఉండదు. బండ్లు ఓడలవుతాయి. ఓడలు బండ్లవుతాయి. అధికారంలో ఉన్నప్పుడు మనం చేసిన పనులే తరువాత మనకు నష్టాలు తీసుకొస్తాయి. ఇప్పుడు బీఆర్ఎస్ పరిస్థితి కూడా అలాగే ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ప్రతిపక్షాల గొంతు నొక్కేసింది. ఇక ఇప్పుడు ప్రజాగళం వినిపించాలని భావిస్తోంది. దీని కోసం ఇందిరా చౌక్ ను ఎంచుకుంటోంది./తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా ఇందిరా పార్క్ వేదికను అడ్డాగా చేసుకుని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చాక అక్కడ ధర్నాలు చేయొద్దంటూ ఆదేశాలు జారీ చేయడంతో కోర్టు కూడా మొట్టికాయలు వేసింది. ఇక ప్రస్తుతం ఇదే వేదికగా ఉద్యమాలు చేయాలని భావిస్తున్నారు. తాను చేస్తే కరెక్ట్ ఇతరులు చేస్తే కుదరదని చెప్పే కేసీఆర్ తీరుకు అందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం వరి కొనుగోలు చేయడం లేదని ఇదే వేదికపై ఆందోళన చేశారు. ఇప్పుడు కూడా ధర్నాలకు ఇందిరా పార్క్ వేదికను ఎంచుకుని ప్రజల పక్షాన పోరాడాలని చూస్తున్నారు. ఇది ఎంత వరకు సమంజసం. తన కోసమైతే ఒకే అంటూ తాను అధికారంలో ఉన్నప్పుడు నో చెప్పడం దేనికి సంకేతమని పలువురు రాజకీయ నేతలు ప్రశ్నిస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి ఇందిరా పార్కు సమీపంలోనే ధర్నాలు చేసేవారు. అది అచ్చి రావడంతోనే అధికారంలోకి వచ్చారు. అధికారం చేజిక్కగానే ధర్నా చౌక్ వద్ద ఎలాంటి ఆందోళనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రభుత్వం మీద మచ్చలేదని అనుకునేలా చేశారు. తరువాత ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లడంతో వారు ఓటుతోనే సమాధానం చెప్పారుగాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధర్నా చౌక్ లో ఆంక్షలు సడలించింది. బీఆర్ఎస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలు రద్దు చేసింది. ప్రజలు ఎప్పుడైనా ధర్నా, ఆందోళన చేసుకోవచ్చని సూచించింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలు సరైనవి కావని తెలియజేసింది. ఇందులో భాగంగా ఇప్పుడు ఇందిరా పార్కు వద్ద ఎవరైనా ఆందోళన చేసేందుకు అనుమతి ఇచ్చింది.

## తొలి విడతలో రికార్డు స్థాయిలో పట్టుబడిన నగదు




న్యూఢిల్లీ,ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారన్న విషయం తెలిసిందే. తమ గెలుపుకోసం ఓటర్లకు డబ్బు, మద్యం, మదక ద్రవ్యాలు, బంగారం, వెండి, ఖరీదైన వస్తువులను ఇస్తారు. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధం. దీనితో కేంద్ర ఎన్నికల సంఘం ప్రలోభాలను కట్టడి చేయడానికి తమవంతు ప్రయత్నం చేస్తుంది. ఈసీ ప్రతి రాష్ట్రంలో ఎన్నికల ఫ్లయింగ్ స్వకాడ్స్‌ను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తూ.. డబ్బు, మద్యం రవాణాను కట్టడి చేస్తుంది. ఈ దేశంలో ఎన్నికల సమయంలో కట్టల కొద్దీ నగదు, మద్యం, మదక ద్రవ్యాలు పట్టుబడుతుంటాయి. అయితే ఈ సారి మాత్రం రికార్డు స్థాయిలో రికవరీ జరిగింది. గత 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల (లోక్‌సభ ఎన్నికలు) చరిత్రలోనే అత్యధిక మొత్తం 2024 ఎన్నికల సమయంలో పట్టుబడినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ఎంపిక చేసింది. ఈసీఐ వెల్లడించిన డేటా ప్రకారం.. మార్చి 1వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు తొలి విడతలో డబ్బు, మద్యం, బంగారం, ఇతర వస్తువుల రూపంలో మొత్తం రూ. 4,650 కోట్లు రికవరీ అయ్యింది. అంటే సగటున రోజుకు రూ. 100 కోట్ల మేర రికవరీ జరిగినట్లు. ఇందులో నగదు రూ.395.39 కోట్లు కాగా, బంగారం, వెండి వంటి విలువైన లోహాల రూపంలో రూ.562.10 కోట్లు రికవరీ చేసినట్లు ఈసీ విడుదల చేసింది. అలాగే రూ.489.31 కోట్ల విలువ చేసే 3.58 కోట్ల లీటర్ల మద్యం పట్టుబడినట్లు.ఈ ఏడాది మొత్తం రికవరీలో సింహభాగం మాదకద్రవ్యాలదే కావడం లేదు. రూ.4,650 కోట్ల రికవరీలో 45 శాతం మేర మదక ద్రవ్యాలే ఈసీ ప్రదర్శించబడ్డాయి. మొత్తంగా రూ.2,068.85 కోట్ల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు. 2019 ఎన్నికల సమయంలో రూ. 1,279.9 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇక టీవీలు, ఫ్రిడ్జిలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ వివరించింది. 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇదే అత్యధిక మొత్తం అని ఈసీఐ తన డేటాలో ఉంది.గత లోక్‌సభ ఎన్నికల సమయంలో రూ. 3,475 కోట్లకు పైగా పట్టుబడింది. గత ఎన్నికల సమయంలో పట్టుబడిన దానితో ఇది 34 శాతం అధికమని నిరూపించబడింది. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, ఇంత భద్రతా బలగాల మధ్య సమన్వయంతో పౌరుల సహకారంతో పాటు మొత్తం పెద్దలను స్వాధీనం చేసుకోగల్గుతున్నామని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది.ఇక ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో రాజస్థాన్ తొలి స్థానంలో నిలిచింది. ఆ రాష్ట్రంలో మార్చి 1వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకూ మొత్తం రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత రూ. 605 కోట్లతో గుజరాత్ తర్వాత స్థానంలో నిలిచింది. ఇక తమిళనాడులో రూ.460.8 కోట్లు, మహారాష్ట్రలో రూ.431.3 కోట్లు, పంజాబ్‌లో రూ. 311.8 కోట్లు పట్టుబడింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప ప్రాంతాలు నిలిచాయి.2024 లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడతల్లో జరగనున్న విషయం తెలిసిందే. తొలి ఫేజ్ ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 26న రెండో విడత', మే 7న మూడో విడత', మే 13న నాలుగో విడత, మే 20న ఐదో విడత, మే 25న ఆరో విడత, జూన్ 1న ఏడో విడత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక తొలి ఫేజ్‌లోనే ఇంత మొత్తంలో నగదు రికవరీ కావడం గమనార్హం. ఎన్నికలు ముగిసేసరికి ఇంకా పెద్ద మొత్తంలో నగదు పట్టుబడే అవకాశం లేకపోలేదు. ఇప్పుడు ఈ అంశం తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## సంఘవ్యతిరేకులతో రాహుల్ 'రహస్య ఒప్పందం'...



పాలక్కాడ్: కాంగ్రెస్ సీనియర్ నేత, వయనాడ్ సిట్టింగ్ ఎంపీ రాహుల్ గాంధీ (రాహుల్ గాంధీ)పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (నరేంద్ర మోదీ) ఘాటు విమర్శలకు దిగారు. సంఘవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన నిషేధానికి గురైన ఒక సంస్థకు చెందిన రాజకీయ విభాగంతో రాహుల్ 'రహస్య ఒప్పందం' కుదుర్చుకున్నారని. ఉత్తరప్రదేశ్‌లో ఆయన కుటుంబానికి అండగా నిలిచిన నియోజకవర్గాన్ని కూడా రాహుల్ పక్కన పెట్టేశారని అన్నారు. కేరళలో ప్రజా సమస్యలను ప్రస్తావించకుండానే కాంగ్రెస్ క్రౌన్ ప్రిన్స్ ఓట్లు అడుగుతున్నాయని పాలక్కాడ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ మోదీ అన్నారు. లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రకటించారు. కేరళలో వామపక్షాలను టెర్రరిస్టులుగా పోల్చి, వారితోనే ఢిల్లీలోనే చెత్తపట్టాలు వేసుకుని తిరగడం కాంగ్రెస్ పార్టీ వంచనకు నిదర్శనమని. ఎల్‌డీఎఫ్-యూడీఎఫ్ హయాంలో కేరళలో పరిస్థితులు నానాటికీ దిగజారాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ కంపెనీతో సహా ఎన్డీయే ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అవరోధాలు కల్పిస్తోంది. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పాత్ర'ను మోదీ ప్రస్తావిస్తూ, ఇది దేశ అభివృద్ధికి కట్టుబడి, మోదీ గ్యారెంటీలతో రూపొందించిన మేనిఫెస్టో అని అన్నారు. ఆయుష్మాన్ భారత్ స్కీమ్ ద్వారా కేరళలోని 73 లక్షల మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందుతోంది. 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఉచిత చికిత్స అందిస్తామని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 'వికాస్', 'విరాసత్' అనేది బీజేపీ విజన్ అని చెప్పారు. సహజ సౌందర్యానికి ప్రతీక పాలక్కాడ్ అని కొనియాడారు. హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేస్, హైస్పీడ్ వందే భారత్ రైళ్లతో కేరళను గ్లోబల్ హెరిటేజ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు.

## ఇది సీబీఐ కస్టడీ కాదు.. బీజేపీ కస్టడీ!



న్యూఢిల్లీ : లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితకు, రౌస్ అవెన్యూ కోర్టు ఈనెల 23వరకు జూడీషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారంతో కవిత సీబీఐ కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చారు. 14 రోజులు జ్యుడిషియల్ కస్టడీని సీబీఐ కోరగా దీనికి న్యాయమూర్తి తిరస్కరించి తొమ్మిది రోజులకు పరిమితం చేసింది. దీంతో కవితను అధికారులు తీహార్ జైలుకు తరలించారు.

అవి బీజేపీ ప్రశ్నలు

ఇదిలా ఉంటే కోర్టు ఆవరణలో ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇది సీబీఐ కస్టడీ కాదని, బీజేపీ కస్టడీ అంటూ కవిత వ్యాఖ్యలు చేశారు. రెండేళ్లుగా అవే ప్రశ్నలను తిప్పి తిప్పి అడుగుతున్నారని అన్నారు. బయట బీజేపీ నేతలు మాట్లాడిన మాటలనే సీబీఐ అడుగుతుందన్నారు. అడిగింది అడుగుతున్నారు.. కొత్తది ఏమీ లేదన్నారు.

ముగిసిన సీబీఐ కస్టడీ

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మూడు రోజుల కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు ఆమెను సోమవారం ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరీ బవేజా ఎదుట హాజరుపరిచారు. ఆమె తొమ్మిది రోజులు రిమాండ్ విధించారు. ఇక.. ఆదివారం విచారణలో భాగంగా ఆడిటర్ బుచ్చిబాబు ఫోన్ ద్వారా సేకరించిన చాటింగ్‌లు, మహబూబ్‌నగర్‌లో భూముల వ్యవహారం, ఆప్ నేతలకు ప్రాక్సీ ద్వారా డబ్బుల చెల్లింపులు, ఈ క్రమంలో బెదిరింపులపై కవితను ప్రశ్నించినట్లు సమాచారం..

కవితతో కేటీఆర్ భేటీ

సీబీఐ కార్యాలయంలో ఉన్న కవితను ఆదివారం రాత్రి ఆమె భర్త అనిల్, సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్, న్యాయవాది మోహిత్ రావు కలిశారు. ఈసందర్భంగా తెలంగాణలో రాజకీయ పరిణామాలు, కోర్టులో అనుసరించాల్సిన వైఖరి తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఢిల్లీ మద్యం కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్టు చేసింది. అయితే.. ప్రత్యేక కోర్టు ఆమెకు మధ్యంతర బెయిల్ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్‌పై ఈనెల 16న విచారణ జరగనుంది. కాగా, ఎమ్మెల్సీ కవితకు కోర్టు వార్నింగ్ ఇచ్చింది. కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. జర్నలిస్టులు ప్రశ్నలు అడిగితే బదులు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. మరోసారి ఇలా చేయొద్దంటూ రౌస్ ఎవెన్యూ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా హెచ్చరించారు.

## సుప్రీం కోర్టులో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట..



న్యూఢిల్లీ, ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్ట్ అయిన అరవింద్ కేజ్రీవాల్‌కు మరో షాక్ తగిలింది. తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించలేమని.. ఏప్రిల్ 29న విచారిస్తామని సుప్రీం కోర్టు సోమవారం స్పష్టం చేసింది. ఈరోజు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టగా జస్టిస్‌లు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. అంతకుముందు తన అరెస్ట్‌ను కేజ్రీవాల్ తరఫు న్యాయవాదులు ముందుగా ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. కాగా ఈ పిటిషన్‌ను ఢిల్లీ హై కోర్టు ఏప్రిల్ 9న తోసిపుచ్చింది. అటు కేజ్రీవాల్ అరెస్టుపై సుప్రీం కోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24 లోపు వివరణ ఇవ్వాలని సుప్రీం ఈడీని ఆదేశించింది. కాగా కేజ్రీవాల్ తరఫున వాదనలు వినిపించిన అభిషేక్ మను సింఘ్వి.. కేజ్రీవాల్‌ను ఎన్నికల ప్రచారం నుంచి అడ్డుకునేందుకే అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. దీంతో ఈ కేసులో ఏం జరిగిందో తమకు అంతా తెలుసని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కాగా ఈ రోజు విచారణ చేపట్టలేం అని సుప్రీం కోర్టు తెలపగానే ఈ శుక్రవారం విచారణ చేపట్టాలని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోరారు. దీంతో మీరనుకున్న తేదిన విచారించడం కుదరదని జస్టిస్ ఖన్నా స్పష్టం చేశారు. అటు అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగియగా.. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. దీంతో కేజ్రీవాల్ కస్టడీని ఈ నెల 23 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ నెల 23 వరకు కేజ్రీవాల్ తీహార్ జైలులోనే ఉండనున్నారు.

## పెద్దకొడుకు కేసీఆర్.. చిన్న కొడుకు రేవంత్‌రెడ్డి: రఘునందన్‌రావు సెటైర్



హైదరాబాద్,మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు బీఆర్ఎస్, కాంగ్రెస్ పై సెటైర్లు వేశారు. సోమవారం ఆయన మెదక్ జిల్లా తూప్రాన్‌లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే పేదరికం, నిరుద్యోగం తగ్గించేందుకు, రైతులు, మహిళల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.కేసీఆర్ పెద్ద కొడుకు అని నమ్మి పదేళ్ళు అధికారం ఇస్తే ఏంచేసిండని ప్రశ్నించారు. తూప్రాన్ లో తిరుగుతుంటే వినతి పత్రాలు ఇస్తున్నారని, కనీసం ఆడపిల్లలు చదువుకోవడానికి డిగ్రీ కళాశాల కూడా మంజూరు చేయలేదని మండిపడ్డారు. సిద్దిపేటకు అన్ని మంజూరు చేసుకున్న హరీష్ రావు పదేళ్ళు అధికారంలో ఉండి కూడా తూప్రాన్ కు ఒక్క డిగ్రీ కళాశాల మంజూరు చేయించలేదని దుయ్యాబట్టారు. ఇగ చిన్న కొడుకు రేవంత్ రెడ్డి వచ్చిండు. రూ. 4 వేల పెన్షన్ ఇస్తున్నడు ఏమైంది అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 తారీఖున రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తానని చెప్పాడని ఏమైంది నీ రుణమాఫీ రేవంత్ రెడ్డి అంటూ చవాక్కులు పేల్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 4 నెలలవుతుందని, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 లు ఇస్తున్నడు, ఇచ్చిండా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెసోళ్ళు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ అని పెట్టిర్రు అని వట్టిగా తిరిగి ఏంజేస్తరు? ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టుడు తప్ప ఇంకేమీ లేదంటూ ఉద్ఘాటించారు. రాజ్ పుష్ప కంపెనీ పేరుతో రూ.100 కోట్ల కు ఏకరా చొప్పున వెయ్యి కోట్లు పెట్టి పదెకరాలు కొనుగోలు చేసిన వెంకట్రామిరెడ్డికి అన్ని డబ్బులు ఎక్కడివని, తాను ఎన్నికల్లోనే పోటీ చేయలేదు, డబ్బులు ఎలా పంచుతానని వెంకట్రామిరెడ్డి అంటుండు, కానీ డీసీపీ రాధాకిషన్ రావు చెప్పిండు అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచినమని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడనా? లేక చర్యలు తీసుకోకుండా, కొత్త ప్రభాకర్ రెడ్డి రాయభారం నడిపీస్తుండా? అంటూ విమర్శించారు. రూ.14 కోట్లకు భూమి అమ్మిన అని చెప్పి కాగితం రాయించుకుని, రూ.14 కోట్లు బలవంతంగా గుంజుకుంది కవిత అని సీబీఐ దగ్గర కవిత ఒప్పుకుంది అని పేపర్లలో వచ్చిందని, ఇక్కడ శరత్ చంద్రారెడ్డి పిలుస్తలేరు, వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు చేస్తలేరు,కవితపై కేసు ఎందుకు కేసు నమోదు చేయట్లేదని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలవనీయకుండా కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. తాను మళ్ళీ చెబుతున్న వెంకట్రామిరెడ్డి ఇవ్వన్నీ నేను చెప్పట్లేదు, అరెస్టయిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు తెలిపిండని తెలిపారు.

## భువనగిరి కోట మాదే... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



భువనగిరి:భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీలు గెలిచామని, పార్లమెంటు కూడా గెలవబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తమ్ముడికి ఒక అన్నగా తోడుగా ఉంటానని పేర్కొన్నారు. భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని చెప్పారు.

ఆశించి భంగపడ్డ కోమటిరెడ్డి బ్రదర్స్

భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను కోమటిరెడ్డి కుటుంబం ఆశించారు. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం రేవంత్ రెడ్డి వర్గీయుడి పేరున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. చామల కిరణ్ కుమార్ రెడ్డికి కోమటి రెడ్డి బ్రదర్స్ సహకరిస్తారా? లేదా అనేది రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. భువనగిరి పరిధిలో చామల ఎవరు పరిచయం లేకపోవడంతో పాటు బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అందరికి పరిచయం ఉండడంతో పాటు బీసీ నేత కావడంతో గట్టి పోటినిచ్చే అవకాశముంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రాజగోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి భువనగిరి స్థానం గెలుపుపై కీలక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రాజగోపాల్ రెడ్డి ట్వీట్‌తో రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# యాసంగి వడ్లకు చోటేది?..

## తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించిన కెసిఆర్

మహబూబ్‌నగర్,తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న వ్యవహారంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ చేస్తున్న సవాళ్లపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో భ్రష్టు రాజకీయాలను ప్రవేశ పెట్టిన సవాళ్లు విసరడం ద్వారా తప్పులను కప్పిపుచ్చలేరని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాడు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో ఎమ్మెల్యే అయ్యారని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం చేయరాని తప్పుడు పనులన్నీ చేసిందని మండిపడ్డారు. కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశాడని సీఎం రేవంత్‌రెడ్డి అనలేదని.. సిరిసిల్లలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అనుమానాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారని అన్నారు. లై డిటెక్టర్ టెస్ట్‌కి రేవంత్ సిద్ధమా అని కేటీఆర్ అనడం తప్పని చెప్పారు. విచిత్రమైన, నీచమైన సంస్కృతిని తెలంగాణ రాజకీయాల్లో ప్రవేశపెట్టి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. ఒక ముఖ్యమంత్రి మీద అవాకులు, చెవాకులు పేలడం కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. కేటీఆర్ చెల్లి కవిత తీహార్ జైల్లో ఉందని.. ఇంకో వైపు ఫోన్ ట్యాపింగ్‌లు రోజుకోక మలుపు తిరుగుతున్నాయని అన్నారు. కేసీఆర్‌కి తెల్వకుండా ఇవన్నీ జరిగే అవకాశం ఉండదన్నారు. తెలంగాణ రాకముందు కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఎన్ని ఉన్నాయని ప్రశ్నించారు. ఆస్తులు ఎలా సంపాదించారో దానిపై లై డిటెక్టర్ టెస్ట్‌కి కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. నిజాయితీ గల పోలీసులను రేవంత్ ప్రభుత్వం నియమించిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాల మేరకు జరిగాయో త్వరలో బయటపెడతామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లామని ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయి ఇన్‌చార్జిలు ఎంపీ ఎన్నికల కోసం కష్టపడాలని సూచించారు. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారంటీలను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కచ్చితంగా నెరవేరుస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి.. ఈ విజయాన్ని రేవంత్ రెడ్డికి బహుమానంగా ఇస్తామని సంపత్ కుమార్ తెలిపారు.

## కెటిఆర్ పిచ్చి పీక్ స్టేజికి వెళ్లింది

హైదరాబాద్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. కేటీఆర్ నిజంగానే లై డిటెక్టర్ టెస్ట్‌కి సిద్ధంగా ఉంటే తాము ఏర్పాట్లు చేస్తామని సవాల్ విసిరారు. శనివారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ టైం, ప్లేస్ చెబితే టెస్ట్‌కి తాము ఏర్పాట్లు చేస్తామని అన్నారు. డ్రగ్స్ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారని.. ఆయన సవాల్‌ని రేవంత్ స్వీకరించి గన్‌పార్క్‌కి వస్తే పత్తా లేకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కి పిచ్చి ముదిరి పీక్ స్టేజ్ కెళ్లిందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో నిజాలు బయటపడుతుంటే కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని సెటైర్లు వేశారు. భార్య భర్తలు, జడ్జీల ఫోన్లు కూడా కేటీఆర్ విన్నారన్నారు. తన ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని అన్నారు. తన ఫోన్ ట్యాప్ అవుతుందని రేవంత్‌కి మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ఎనిమిది నెలల ముందే చెప్పానని గుర్తుచేశారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ చేసేంతా పరిస్థితి ఏముంది? అని ప్రశ్నించారు. రేవంత్ పోరాటయోధుడని కొనియాడారు. రేవంత్ బీజేపీలోకి వెళ్తాడని కేటీఆర్ ఇంకోసారి మాట్లాడితే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. బీజేపీతో పొత్తు కోసం బీఆర్ఎస్ వెంపర్లాడింది నిజం కాదా? అని ఆది శ్రీనివాస్ నిలదీశారు.

## దళిత జనోద్ధరణకు రామానుజుల శ్రీకారం

హైదరాబాద్, ఇటీవల హైదరాబాద్ ముచ్చింతల్‌లో సమతామూర్తి రామానుజల విగ్రహావిష్కరణతో ఆయన గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసే అవకాశం వచ్చింది. నిజానికి తమిళనాట అప్పట్లో కులాచారాలు బలంగా ఉండేవి. ఆ కాలంలోనే దళితజనోద్ధరణకు రామానుజులు విశేషంగా కృషి చేశారు. చాపకూడు సహా దళితులను ఆళ్వారులుగా స్వీకరించి వారికి మంత్రోపదేశం ఇచ్చారు. అలా చేరిన వారిలో అగ్రగణ్యులు దళితులే. ఇలా రామానుజా చార్యుల వారు ఆనాడే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ విభిన్నంగా ఆలోచించే ఆయన ఓ రకంగా సంస్కరణ వాది. ఆనాడే అస్పృశ్యతను వ్యతిరేకించారు. ఆయన నిర్మించిన ఆచార్య పరంపరలో దళితులుకూడా ఉన్నారు. చాపకూడు అంటే సహపంక్తి భోజనాన్ని ఆనాడే ఏర్పాటు చేసి ఆచరించి చూపారు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవారు ఎవరైనా కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అలా వచ్చిన వారు ఎందరో ఆయన శిష్యగణంగా ఉండిపోయారు. ఆకాలంలో ఆడవారికి, బ్రాహ్మణెళితరులకి ఉపదేశం అనేదే లేదు. విలువైన మంత్రాలను ఇతరకుల ఉపదేశించకుండా ఉంటే, విలువైనవి మన వద్ద ఉండి కూడా నష్టం ఎందుకు పొందాలి అని రామానుజాచార్యుల వారు ఆనాడే ఆలోచన చేశారు. రుచి ఉన్న వారికి, మేము కూడా బాగుపడతాం, నాకూ తెల్సుకోవాలని ఉంది అనే వారందరికీ అందించాలి అని ఆచార్య పరంపర ఏర్పాటు చేసారు. అలా ఆయన సంస్కరణలకు శ్రీకరాం చుట్టారు. తనవరకు తీసుకుంటే సుమారు 40 సంవత్సరాలు దాటి, సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన జ్ఞాని అయి ఉన్నప్పటికీ చరమ శ్లోకలో ఉన్న గంభీరమైన తాత్పర్యాన్ని తెలుసుకోవడానికి 300 మైళ్ల దూరంలో ఉన్న ఆచార్యుడి వద్దకి నడిచి 18 సార్లు వెళ్తే కానీ అవకాశం లభించలేదు. నాలాంటికే అంత కష్టంగా లభిస్తే సామాన్యులకు మంత్ర ఉపదేశం జరిగే ప్రశ్నే రాదు. అందుకే రామానుజాచార్యుల వారు ఇంత కష్టంగా ఉన్నా మనకే లభించకపోతే మనకు జరిగే నష్టం ఏంతో కదా అని ఆలోచన చేశారు. అట్లా అష్టాక్షరీ, ద్వయ మంత్రం, చరమ శ్లోకాన్ని ఒకేసారి ఉపదేశంగా అందేట్టు చేసారు. రామానుజులకు ముందు ఈ మూడు మంత్రాలు ఒకే సారి ఉపదేశం చేసేవారే కాదు. మంత్రం, మంత్రార్ధం కూడా ఒకేసారి లభించేది కాదు. మరిలా అందరికీ చెబితే దాని విలువ పోదా అంటే, మనిషికి ఒకసారి అంటూ సంస్కారం ఏర్పడితే, లోన నిలిచి పోతుంది, క్రమేపి మనపై ప్రభావం చూపుతుంది. మానవ దేహం అనేది సులభంగా లభించలేదు. ఎన్నో జన్మల క్లేషాల తర్వాత వచ్చింది. ఈ మానవ శరీరం అనేది మెరుపు తీగ పాటి అంత కూడా లేదు అని చెబుతారు అళ్వార్లు. అందుకే సంస్కారం అంటూ ఎర్పడితే మానవ జన్మ కంటే క్రిందకి దిగజార కుండా ఉంటుంది. క్రమేపి బాగుపడే అవకాశం ఉందన్నది రామానుజాచార్యులవారు. ఆశించారు. అది మన పరంపర. రామానుజాచార్యుల నిర్హేతుక కృప వల్ల మనం ఈనాడు ఆ పరంపరని



హైదరాబాద్,: యాసంగి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. కానీ కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎక్కడ పెట్టాలన్నదే ఇప్పుడు పెద్ద ప్రశ్న. ఎందుకంటే.. గత ఏడాది యాసంగి, మొన్నటి వానకాలం సీజన్‌లో ధాన్యం మొత్తం మిల్లుల్లోనే పేరుకుపోవడంతో మిల్లులన్నీ ధాన్యంతో నిండిపోయాయి. దీంతో ఈ యాసంగి ధాన్యం నిల్వ చేసే పరిస్థితి లేకుండా పోయింది. దీనికి పౌరసరఫరాల సంస్థ, మిల్లర్ల నిర్లక్ష్యమే కారణమన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓవైపు మిల్లర్లు సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించగా, మరోవైపు టెండర్లలో విక్రయించిన గత యాసంగి ధాన్యాన్ని ఆయా సంస్థలు ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలో ఈ యాసంగి ధాన్యాన్ని దించుకునేందుకు మిల్లర్లు ససేమిరా అంటున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ధాన్యం కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది.

### మిల్లుల్లో మూలుగుతున్న 80 లక్షల టన్నుల ధాన్యం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిల్లుల్లో 80 లక్షల టన్నులకు పైగా ధాన్యం నిల్వ ఉన్నట్టు సమాచారం. ఇక ఈ యాసంగి సీజన్‌లో సుమారు 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ ప్రణాళికలు రూపొందించింది. అంటే మిల్లుల్లో మొత్తంగా 1.55 కోట్ల టన్నుల ధాన్యం నిల్వ చేయాల్సి వస్తుంది. అవసరమైన సౌకర్యాలు లేనందున ఈ స్థాయిలో నిల్వ సాధ్యం కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2022-23 యాసంగికి సంబంధించి 38 లక్షల టన్నుల ధాన్యం, 2023-24 వానకాలం సీజన్ ధాన్యం 43 లక్షల టన్నులు మిల్లుల్లోనే ఉన్నాయి.

### ఏడాదైనా సీఎంఆర్ ఇవ్వలేదు

2022-23 యాసంగికి సంబంధించి 66.84 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 35 లక్షల టన్నుల ధాన్యాన్ని వేలం ద్వారా విక్రయించారు. మిగిలిన 32 లక్షల టన్నులకు సంబంధించి దాదాపు 22 లక్షల టన్నుల సీఎంమార్(బియ్యం) ఇవ్వాల్సి ఉండగా, ఇందులో 19 లక్షల టన్నులు మాత్రమే. ఇంకా 3 లక్షల టన్నుల సీఎంమార్ బకాయిలు ఉన్నాయి. 3 లక్షల టన్నుల బియ్యానికి సంబంధించి, 4.5 లక్షల టన్నుల ధాన్యం ఇంకా మిల్లుల్లోనే ఉన్నది. ఇక, మొన్నటి వానకాలానికి సంబంధించి ప్రభుత్వం 47.33 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ఇందుకు 32 లక్షల టన్నుల సీఎంమార్(బియ్యం) ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సి ఉంటుంది. వానకాలం సీఎంమార్ ప్రారంభమై ఐదు నెలలు పూర్తవుతున్నా, 3 లక్షల టన్నుల సీఎంమార్ మాత్రమే ఇస్తున్నారు. అంటే ఇంకా 29 లక్షల టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉన్నది. ఇందుకు సంబంధించిన 43 లక్షల టన్నుల ధాన్యం మిల్లుల్లోనే ఉన్నది.

### టెండర్ల ధాన్యం ఎత్తడం లేదు

వేలంలో ధాన్యాన్ని దక్కించుకున్న సంస్థలు మిల్లుల నుంచి ఎత్తటంలో నిర్లక్ష్యం చేస్తున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం వారికి కన్ఫర్మేషన్ లెటర్ ఇచ్చిన 90 రోజుల్లో ధాన్యం మొత్తం ఎత్తేయాలి. ఇప్పటికి 50 రోజులు 5-10 వేల టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఎత్తినట్టు తెలిసింది. దీంతో కొత్త ధాన్యం పెట్టేందుకు స్థలం సరిపోని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి వరకు సగం ధాన్యం ఎత్తినా మరోలా ఉండేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మిల్లుల్లో చోటులేదని తెలిసిందా, కొత్త ధాన్యం పెట్టేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయా.. 90 రోజుల గడువు ఇవ్వటం ఏమిటని పౌరసరఫరాల సంస్థపై విమర్శలు వస్తున్నాయి. గతంలో మాదిరి 45 రోజుల గడువు ఇస్తే ఇప్పటికే ధాన్యం ఎత్తేవారని, ఇప్పుడు ఈ ఇబ్బంది వచ్చేది కాదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### మేం ధాన్యం దించుకోండి: మిల్లర్లు

ఈ యాసంగిలో కొన్న ధాన్యాన్ని దించుకొనేందుకు మిల్లర్లు నిరాకరిస్తున్నారు. ఇప్పటికే తమ మిల్లుల్లో ధాన్యం పేరుకుపోయిందని, కొత్త ధాన్యం పెట్టేందుకు స్థలం లేదని తెగేసి చెబుతున్నారు. ఈ మేరకు మిల్లర్లు పలు జిల్లాల్లో కలెక్టర్లకు లేఖలు కూడా రాశారు. దీంతో ధాన్యం ఖాళీ చేయించేలా చర్యలు కలెక్టర్లు పౌరసరఫరాల శాఖకు లేఖలు రాసినట్టు తెలిసింది. ఇటీవల నిర్వహించిన సమీక్షలోనూల జైంట్ జిల్లా కలెక్టర్లు ఈ విషయాన్ని దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఒకవేళ మిల్లర్లు ధాన్యం దించుకొని పక్షంలో కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయి రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. సమస్యను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

## దళారుల ప్రచారాలను రైతులు నమ్మొద్దు

హైదరాబాద్,రైతుల బాగుకోసం ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తూనే ఉందని సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల మాట నమ్మవద్దన్నారు. 2350 నుంచి 2900 వరకు ధాన్యం కొనుగోలు క్వింటాలుకు ధర పెట్టి కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎమ్ఎస్‌పీ కంటే ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఫీల్డ్ విజిట్ చేయబోతున్నామన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. గతనెల 25వ తేది నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని.. 7149 కేంద్రాల్లో కలిపి 1.87 ఎల్ఎంటీ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు అత్యధికంగా నిజామాబాద్‌లో 1లక్ష ఎల్ఎంటీ, కామారెడ్డిలో 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోలు పక్రియలో కావాల్సిన యంత్రాలు సిద్ధం చేశామన్నారు. ధాన్యం ఎండపెట్టకుండా పొలం నుంచి బ్యాగ్‌లోకి ఆర్వెస్టర్ ద్వారా కోపిస్తే కొంత రైతులు నష్టపోతున్నారన్నారు. జూన్ 30 వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం పూర్తిగా ఎండిన తర్వాత అమ్మితే ఎంఎస్‌పీ రేటు వస్తుందని.. రైతులు అర్థం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి.. బయట నుంచి రాష్ట్రానికి రాకుండా నిబంధనలు ఉన్నాయన్నారు. ఐరేసేస్ స్కాన్ వల్ల రైతులకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు తరువాత రెండు రోజుల్లోనే రైతులకు డబ్బులు అందిస్తున్నామన్నారు. రైస్ మిల్లర్ల బకాయిలు మొదలు పెట్టామని... కొందరు మిల్లర్లు వసూళ్లకు భయపడి ఇతర దేశాలకు పారిపోయారన్నారు. మూడు నెలల్లో 6 వేల కోట్ల లోన్స్ తగ్గించామన్నారు. నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మిల్లర్లు బియ్యాన్ని బయట రాష్ట్రానికి వెళ్లకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. మిల్లర్ల విషయంలోనే కాదు అధికారుల నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని అన్నారు. నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లో రవాణా బకాయిలు రూ.900 కోట్లు క్లియర్ చేశామన్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ద్వారా తప్పించుకుని తిరిగే వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు రైతులకు రూ.400 కోట్ల వరకు డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు. గత ఐదేళ్లుగా కేంద్రం, రాష్ట్రం, ఎఫ్‌సీఐ నుంచి రావాల్సిన బకాయిలు ఫస్ట్ సిట్టింగ్‌లోనే వందల కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. మార్కెట్ యార్డులలో సమస్యలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. జనగాంలో జరిగిన సమస్యపై చర్యలు చేపట్టామని... భవిషత్‌లో సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని టా÷-గ్గ్ం÷ట్ పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గతసారి కంటే 5 లక్షల ఎకరాలు పంట తగ్గిందని తెలిపారు. 60 పాడి, 40 రైస్ వస్తుందని డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు.

# 'నిరుద్యోగం'పై అదే నిర్లక్ష్యం!

న్యూఢిల్లీ,ఎన్నికల సమయాలలో దేశంలోనే ప్రధాన సమస్యల గురించి చర్చలు జరగాలి, రాజకీయ పార్టీలు సైతం సమస్యలకు తామే పరిష్కార మార్గాలు చూపుతాము చెబుతూ ప్రజల ముందుకు రావాలి. కానీ ప్రస్తుత ఎన్నికలలో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రత్యర్థులపై అనుచిత విమర్శలు కురిపిస్తూ, భావోద్వేగాలు రెచ్చగొడుతూ, సంక్షేమ కార్యక్రమాలను చూపిస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలే ఎక్కువగా జరుగుతున్నాయి. నేడు దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగ యువత. ఈ సమస్య గురించి అధికార, ప్రతిపక్షాలు చెప్పుకోదగిన విధంగా స్పందించడం లేదు. గత పదేళ్లలో 25 కోట్ల మంది ప్రజల పేదరికం నుండి బయట పడవేసానని చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీ మొత్తం ప్రపంచం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేశామని కూడా చెబుతున్నారు.కానీ తమ పాలనలో పెరుగుతున్న నిరుద్యోగ యువత గురించి మాటమాత్రం కూడా ప్రస్తావించే సాహసం చేయలేకపోతున్నారు. ప్రధాని మాటలలోనే 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం రేషన్ అందజేస్తుంది. మరికొన్నేళ్లు ఈ సదుపాయం కొనసాగిస్తున్నట్లు కూడా ప్రకటించారు. దేశం ఎదుర్కొంటున్న భయంకరమైన ఆహార సంక్షోభాన్ని ఇది సూచిస్తుంది. చాలా కాలం పాటు నాలుగు ఏళ్ళ అవసరాలకు సరిపడిన ఆహార ధాన్యాలను గిడ్డంగులలో నిల్వచేయలేక, పురుగులు పట్టి విపరీతమైన నష్టం వాటిల్లుతోంది. కానీ ఇప్పుడు ఎక్కడ ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతుందో అన్నభయంతో ఎగుమతులపై ఆంక్షలు విధిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ, నిరుద్యోగిత ఆఫ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇటీవల ప్రకటించిన 'ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024' భారత దేశంలో శ్రామికశక్తిలో 80 శాతం మంది యువత ఉన్నట్టు వెల్లడి చేసింది.మరీ ముఖ్యం గా, సెకండరీ విద్య లేదా అంతకంటే ఎక్కువ ఉన్న యువతలో నిరుద్యోగం 2000లో 35.2 శాతం నుండి 2022లో 65.7 శాతం పెరిగింది. నేడు విద్యావంతులైన యువత భయంకరమైన నిరుద్యోగం ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రచారం కలిపిస్తున్న యాప్ నైపుణ్యాభివృద్ధి, స్టార్ట్ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చెప్పుకోదగిన ప్రభావం చూపలేకపోయాయి. భారతదేశ ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ కూడా '2000 నుండి 2019 మధ్యకాలంలో యువత నిరుద్యోగం రెండు రెట్లు పెరిగింది, 5.7 శాతం నుండి 17.5 శాతం పెరిగింది.కానీ 2022లో 12.4శతానికి తగ్గింది' అని చెప్పారు. ప్రధానంగా మహిళల ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది.రైతుల ఆదాయం రెట్టింపు ప్రకటించిన ప్రధాని మోడీ ఇప్పుడే ప్రస్తావించడం లేదు. దేశంలోని శ్రామిక శక్తిలో 46% మంది ఉన్న వ్యవసాయ రంగంపై కేవలం 5% పెట్టుబడులు మాత్రమే అందుతున్నాయి. యంత్రీకరణను ప్రోత్సహిస్తున్న కారణంగా వ్యవసాయరంగంలో ఉద్యోగాల సృష్టి జరగడం లేదు. 8% ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్న మాటలు సైతం తప్పుడు సంకేతాలు ఇస్తున్నాయి. కేవలం సంఘటిత రంగంలోని జిడిపిని మాత్రమే తీసుకొంటున్నారు. కీలకమైన అసంఘటిత రంగాన్ని కూడా తీసుకుంటే వృద్ధి రేటు 1- 2 శాతం మించని పరిస్థితి.మరోవంక వ్యవసాయేతర రంగాలలో ఉద్యోగాల సంఖ్య కూడా పడిపోతున్నది. గత ఎనిమిదేళ్లలో, 2013లో 7.5 మిలియన్ల నుండి 2019 నాటికి 2.9 మిలియన్లకు క్షీణించింది. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న 10 సంవత్సరాలలో, ఆర్థిక వ్యవస్థ ప్రతి సంవత్సరం 7.5 మిలియన్ల వ్యవసాయేతర ఉద్యోగాలను సృష్టిస్తూ ఉండటంతో, ప్రతి ఏడాది 5 లక్షల మంది ప్రజలు వ్యవసాయం నుండి నిష్క్రమించే అవకాశం కలిగెడిది. లాక్ డౌన్ ఫలితంగా 2020లోనే 3.5 కోట్ల మంది ప్రజలు వ్యవసాయం వైపు మళ్లారు. రెండవ వేవ్ మరో కోటి మంది వ్యవసాయం వైపు వెళ్లారు.వ్యవసాయంలో ఆర్థిక ఉత్పాదకత తక్కువగా ఉండడంతో మన జిల్లాల్లో 15% మాత్రమే అందిస్తున్నారు. జాతీయ శాంపిల్ సర్వే ఆఫీస్ డేటా ప్రకారం 2017-18, నిరుద్యోగం గత 45 ఏళ్లలో అత్యధిక స్థాయిలో ఉంది. 2012లో 2.2 శాతం నుంచి 6.1 శాతం పెరిగింది. గత దశాబ్దంలో 15 నుండి 29 సంవత్సరాల మధ్య యువత నిరుద్యోగ స్థాయి రెట్టింపు, మూడు రెట్లు పెరిగాయి. పేదరికం స్థాయి కూడా విపరీతంగా పెరగడంలో ఆశ్చర్యం లేదు. ప్రపంచ బ్యాంకు సెప్టెంబర్ 2022 నివేదికలో పేదరికంలో నివసించే వ్యక్తులు 70 మిలియన్లు పెరిగారని



గుర్తించారు. వీటిలో 56 మిలియన్లు భారతదేశం నుండి మాత్రమే రావడం.కేంద్ర రాష్ట్రాల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ నియామకాలు మొక్కుబడిగా మారాయి. లక్షలాది ఖాళీలను భర్తీ చేయడం లేదు. తాత్కాలిక ఉద్యోగులతో కాలం గడిపేస్తున్నారు. పైగా, దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలలో కీలకమైన పనులను ప్రైవేట్ వారికి అప్పగిస్తున్నారు. ఒక విధంగా ప్రభుత్వ యంత్రాంగపు ప్రైవేటీకరణ ప్రక్రియ తెలియకుండానే జరుగుతోంది. దానితో సాధారణ ఉద్యోగాలు లభించడం నేడు దాదాపు అసాధ్యమవుతుంది. అత్యున్నత విద్యాసంస్థలుగా పేరొందిన ముంబై ఐఐటి, మద్రాస్ ఐఐటిలలోనే మూడవ వంతుకు పైగా పట్టభద్రులకు ఉద్యోగావకాశాలు లభించడం లేదని వెల్లడవుతుంది. దేశంలో విద్యావంతులైన యువకులలో నిరుద్యోగం ఎటువంటి సంక్షోభకరంగా మారుతుందో ఈ ధోరణి వెల్లడి చేస్తోంది.సాధారణ ఉద్యోగాలు లభించిన విద్యావంతులు సైతం అసంఘటిత ఉద్యోగులుగా మారిపోతున్నారు. లేనిపక్షంలో స్వయం ఉపాధి పేరుతో నిలకడలేని ఉపాధి అవకాశాలను వెతుక్కుంటున్నారు. ప్రపంచంలోనే యువకులైన శ్రామికులు అత్యధికంగా ఉన్న దేశంగా భారత్‌ను చెప్పుకుంటూ వస్తున్నారు. అయితే క్రమంగా వృద్ధాప్య దేశంలో ఉపాధిగా మారుతూ ఉండటంతో యువతకు అవకాశాలు మరింత సమస్యగా మారే ప్రమాదం ఉంది. ఆరేళ్ల క్రితం, మన శ్రామికశక్తిలో 32% మంది 45 ఏళ్లు పైబడి ఉండగా, నేడు 49% మంది 45 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 16 ఏళ్లలో 91% మందికి వృద్ధాప్య పింఛన్లు, ఇతర సామాజిక భద్రత, ఆరోగ్య ప్రయోజనాలు అందుబాటులో లేని వృద్ధాప్య సమాజంలో భారతదేశం మారే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి కోసం ఉద్దేశించిన జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఎపి) వంటి పథకాలకు కేటాయింపులు ఏమాత్రం పెరగడం లేదు. క్యాన్సర్ సమయంలో రద్దు చేయబడిన సీనియర్ సిటిజన్లకు రైల్వే ఛార్జీల రాయితీని ఇప్పటివరకు పునరుద్ధరించకుండా ఉండటానికి. గత దశాబ్దంలో, వృద్ధులకు ఎన్ఎస్ఎపి కింద పెన్షన్ మొత్తాలు 2011 నుండి స్తబ్దుగా ఉన్నాయి. కేటాయింపులు సైతం గత 10 సంవత్సరాలుగా దాదాపు రూ. 9,500 కోట్ల వద్ద నిలిచిపోయాయి. సుప్రీంకోర్టు నిషేధించిన తర్వాత కూడా ఎలక్టోరల్ బ్యాండ్‌లను ముద్రించడానికి ప్రభుత్వం ఏకంగా రూ. 10,000 కోట్లు వెచ్చించిందని వార్తలు వస్తున్న తరుణంలో ఇటువంటి కీలక సంక్షేమ పథకానికి కేటాయింపులు మొక్కుబడిగా ఉన్నాయి.మొత్తం బడ్జెట్‌లో ఎన్ఎస్ఎపికి కేటాయింపులు 2014- 15లో 0.58% నుండి ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం 0.2%కి తగ్గింది. విచారకరమైన అంశం పెరుగుతున్న నిరుద్యోగ సంఖ్యకు, ద్రవ్యోల్బణం కూడా తోడవడంతో ప్రజల కొనుగోలు శక్తి చెప్పుకోదగినంతగా పెరగడం లేదు. దానితో పారిశ్రామికవేత్తలు ఉత్పాదక రంగంలో మరిన్ని పెట్టుబడులకు సాహసం చేయడం లేదు. దాని ఫలితంగా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడం లేదు. ఇదంతా ఒక విషవలయంగా మారుతోంది.ప్రభుత్వం సైతం ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్పించగల విద్య, ఆరోగ్య, సామాజికరంగాలలో పెట్టుబడులను పెంచకపోగా, క్రమంగా వెనుకడుగు వేస్తోంది. దానితో సమస్యలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. యువతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు దాదాపు అన్నిరాజకీయ పార్టీల నేతలు చెబుతున్నా ఆ దిశలో సరైన విధానాలతో ప్రజల ముందుకు రావడం లేదు. ముఖ్యంగా మధ్య తరహా, చిన్న తరహా పరిశ్రమలలో పెట్టుబడులు పెరగడం లేదు. ఆర్థిక సంస్థలు, బ్యాంకులు వాటిపట్ల ఒకరకంగా వివక్షచూపే విధంగా ఉన్నాయి.

## తీహార్ జైలులో కేజ్రీవాల్‌కు వేధింపులు

న్యూఢిల్లీ,తీహార్ జైల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌ను వేధిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సూచనల ఆధారంగా కేజ్రీవాల్‌కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. శనివారం ఉదయం ఢిల్లీలో సంజయ్ సింగ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మాట్లాడారు. జైలు మాన్యువల్ ప్రకారం.. ములాఖత్‌కు వచ్చిన వారిని జైల్లో ఉన్న వ్యక్తి ముఖాముఖి కలుసుకునేందుకు తీహార్ జైలు పరిపాలనా యంత్రాంగం అనుమతి ఇచ్చిందని, కానీ కేజ్రీవాల్ విషయంలో మాత్రం అందుకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని సంజయ్ సింగ్ ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ తన భర్తను ముఖాముఖి కలవాలని దరఖాస్తు పెట్టకుంటే జైలు అధికారులు అనుమతించలేదని, కిటికీ గుండా మాట్లాడుకోవాలని సూచించారని ఆయన తెలిపారు. కరుడుగట్టిన నేరగాళ్లకు కూడా వాళ్లను కలిసేందుకు వచ్చిన వారితో ముఖాముఖి మాట్లాడేందుకు అనుమతిస్తారని, కేజ్రీవాల్ విషయంలో ఎందుకు అనుమతించరని సంజయ్‌సింగ్ ప్రశ్నించారు. కేజ్రీవాల్‌ను మానసికంగా కుంగదీయాలనేది కేంద్ర ప్రభుత్వం కుట్ర అని ఆయన ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ నుంచి హక్కులను లాగేసుకోవద్దని తాను ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాని అభ్యర్థిస్తున్నానని సంజయ్ సింగ్ అన్నారు.

## మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి

మంగళగిరి,ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలని వైకాపా అధినేత, సిఎం జగన్ పిలుపునిచ్చారు. 98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని సూచించారు. జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇంటి స్థలాలను ఇవ్వకుండా అడ్డుకున్న చంద్రబాబుని నిలదీయాలన్నారు. ఒక్కరికైనా సెంట్ స్థలం ఇచ్చారా?. మనం స్థలం ఇస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. ఒక్క ఇల్లయినా ఇచ్చారా?. చేనేత కార్మికులకు ఇల్లు, మగ్గం అని చంద్రబాబు మోసం చేశారు. అందుకు భిన్నంగా తాను నేతన్న నేస్తం పథకం కింద రూ.970కోట్లు చేనేత కార్మికులకు అందించాం. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూతనిచ్చిన ప్రభుత్వం మనదన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ధి జరిగింది. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పథకం అములు చేసిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. . నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశాం. 1.06లక్షల మందికి లబ్ధి జరిగిందన్నారు. గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేదన్నారు. దళారులు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాం. నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం మనది. ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి. 2014 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదు. వాలంటీర్ వ్యవస్థతో అవ్వాతాతలకు పెన్షన్ అందించిన ప్రభుత్వం మనది. పెన్షన్‌ను రూ.3వేలకు పెంచి అందించే అవకాశం నాకు వచ్చింది. 50 శాతం వెనుకబడిన వర్గాలకు టికెట్ ఇచ్చిన ఘనత మనదే. దేశ రాజకీయ చరిత్రలోనే ఇది ఒక రికార్డు. బీసీలు ఎక్కువగా ఉన్నా.. చంద్రబాబు బీసీలకు సీటు ఇవ్వలేదు. కుప్పంలో కూడా బీసీలే ఎక్కువ.. అక్కడా బీసీలకు టికెట్ ఇవ్వరు. మనం మాత్రం చేనేత వర్గానికి చెందిన చె÷-లలెమ్మెకు టికెట్ ఇచ్చాము. మంగళగిరిలో లక్షా 20వేల ఇళ్లున్నాయి. లక్షా 8వేల ఇళ్లకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాం. 90 శాతం ఇళ్లకు లంచాలకు తావులేకుండా లబ్ధి జరిగింది. నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ చేసిన ప్రభుత్వం మనదని తెలిపారు. రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు. గత చంద్రబాబు పాలనను మీరు చూశారు.

# తెలంగాణా మీదనే ఫోకస్... ఏపీకి మోడీ వచ్చేదెపుడు ?



హైదరాబాద్,ఎందుకో ఈసారి ఏపీ కంటే తెలంగాణా మీదనే బీజేపీ పెద్దలు ఫుల్ ఫోకస్ పెట్టేశారు. తెలంగాణా రాజకీయంగా కొంత ఆశాకిరణంగా కనిపిస్తోంది. అదే ఏపీ అయితే బాగా కష్టపడాలి. పైగా పొత్తులు ఉన్నాయి. ఏమున్నా పొత్తు పార్టీలను చూసుకుంటాయన్న ధీమా ఉంది కాబోలు.అందుకే మూడు విడతల ఎన్నికల ప్రచారం పూర్తి చేసుకున్న తరువాత నాలుగవ విడతలో జరిగే ఏపీ తెలంగాణా ఎన్నికల కోసం బీజేపీ దృష్టి పెట్టింది. అయితే ఏపీ కంటే తెలంగాణకే ప్రయారిటీ ఇస్తోంది. తెలంగాణాలో మే 3 తరువాత నుంచి నరేంద్ర మోడీ వరస పర్యటనలు ఉంటాయని పార్టీ వర్గాలు తెలిపాయి.ఆయన ఎన్నికల ప్రచారం సమాప్తం అయ్యే మే 11 లోగా రెండు విడతలుగా తెలంగాణకు వస్తారు అని అంటున్నారు. ఈసారి తెలంగాణాలో కనీసంగా ఆరు నుంచి ఎనిమిది ఎంపీ సీట్లు గెలుచుకోవాలని బీజేపీ టార్గెట్ పెట్టుకుంది అని అంటున్నారు.అదే ఏపీ విషయం చూస్తే బీజేపీ అగ్ర నేతలు ఈ వైపు చూస్తారా అన్న చర్చ అయితే సాగుతోంది. అయితే ఏపీలో కూటమిలో బీజేపీ ఉంది. తెలంగాణాలో సొంతంగా పోటీ చేస్తోంది. దాంతో తెలంగాణాకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అనుకుంటోంది అంటున్నారు.ఏపీలో టీడీపీ తరఫున చంద్రబాబు జనసేన నుంచి పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ప్రచారాలు చేస్తారు.దాంతో పాటు కొందరు కేంద్ర మంత్రులను కూడా పంపుతారు అని అంటున్నారు. ఇక బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా రావచ్చు అన్నది కూడా వినిపిస్తోంది. ఇక ఫినిషింగ్ టచ్ గా అమిత్ షా ఒక టూర్, అలాగే మోడీ కుదిరితే ఒక రోజు టూర్ వేస్తారు అని అంటున్నారు.అంటే ఏపీలో కంటే బీజేపీకి తెలంగాణ మీదనే ఎక్కువగా ఇంట్రెస్ట్ ఉందని అంటు న్నారు. గతంలో అంటే 2014 ఎన్నికల్లో చూస్తే బీజేపీ ప్రధాని అభ్యర్ధి హోదాలో నరేంద్ర మోడీ ఏపీలో పెద్ద ఎత్తున పర్యటించారు. ఆయన తిరుపతి నుంచి విశాఖ వరకూ టూర్ చేసి ఏపీలో కూటమికి ఆనాడు అనుకూలమైన గాలి వీచేలా చూశారు.ఈసారి అయితే ఇప్పటికి కూటమి తరఫున ఉమ్మడిగా ఒక సభ నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం ముగిసేలోగా మరో విడత వచ్చి మరో సభలో పాలు పంచుకోవచ్చు అని అంటున్నారు. మరి మోడీ ఒకటి రెండు సభలు ఏపీలో సరిపోతాయా టీడీపీ బీజేపీ జనసేన కూటమికి గెలుపు కిక్కు ఇవ్వగలుగుతారా అంటే వేచి చూడాల్సిందే.

# అనర్హత వార్నింగ్ తో కేసీఆర్ మైండ్ గేమ్ షురూ!

హైదరాబాద్,ఎత్తులు.. పైఎత్తులు రాజకీయాల్లో సహజం. తన రాజకీయ జీవితంలో ఇలాంటి ఎత్తులెన్నో వేసిన గులాబీ బాస్ కేసీఆర్ కు ఇటీవల కాలంలో ఆయన ఎత్తులన్ని ఎదురుదెబ్బలుగా మారుతున్నాయి. తాజాగా జరుగుతున్న లోక్ సభ ఎన్నికలు ఆయన సామర్థ్యానికి.. సత్తాకు పరీక్షగా మారాయి. గడిచిన పదేళ్లుగా ఎదురులేని అధికారాన్ని చేతిలో ఉంచుకున్న ఆయనకు.. గడిచిన నాలుగు నెలలుగా వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజా సార్వత్రిక ఎన్నికల వేళ.. మరోసారి దిమ్మ తిరిగే షాక్ తప్పదన్న అంచనాలు వ్యక్తమవుతున్న వేళ.. ఆయన తీసుకున్న తాజా నిర్ణయం ఆసక్తికరంగా మారింది.కారణం ఏదైనా.. కొన్నేళ్లుగా పక్కన పెట్టేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను ఆయన అక్కున చేర్చుకున్నారు. డిప్యూటీ సీఎంగా ఉన్న రాజయ్యను మొదటి టర్మ్ లో అర్థాంతరంగా ఆయన పదవిని పీకేయటం తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తినా కేసీఆర్ పట్టించుకున్నది లేదు. ఇటీవల కాలంలో పార్టీకి చెందిన కడియం శ్రీహరి.. దానం నాగేందర్.. తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేసేలా పోరాటం షురూ చేస్తానంటూ కేసీఆర్ తాజాగా ప్రకటించారు.ఆయన వ్యాఖ్యను వార్నింగ్ గా అభివర్ణిస్తున్నారు. లోక్ సభ ఎన్నికల వేళ గులాబీ ఎమ్మెల్యేలు పలువురు హస్తం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లుగా ప్రచారం జరుగుతున్న వేళ.. మిగిలిన వారికి అనర్హత వేటు పేరుతో వార్నింగ్ ఇచ్చినట్లుగా పేర్కొంటున్నారు. ఇందులో భాగంగా స్టేషన్ ఘన్ పూర్ ఉప ఎన్నికకు రెఢీ కావాలంటూ రాజయ్యకు సూచన చేసినట్లుగా చెబుతున్నారు. నిజానికి ఇదే రాజయ్యకు వరంగల్ ఎంపీ టికెట్



ఇస్తారన్న ప్రచారం జరిగింది. అయితే.. అనూహ్యంగా సుధీర్ కుమార్ ను ఎంపిక చేయటం.. రాజయ్య కినుకు వహించటం తెలిసిందే.అయితే.. పార్టీ నిర్ణయంపై రాజయ్య ఎలాంటి వ్యాఖ్య చేసింది లేదు. తాజాగా రాజయ్యను పిలిపించిన గులాబీ బాస్.. ఆయనతో చర్చలు జరిపారు. అనంతరం ఉప ఎన్నికకు రెఢీ కావాలన్న కేసీఆర్.. రాజయ్యకు స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఇంఛార్జిగా ఎంపిక చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంత కాలానికి రాజయ్యకు పార్టీలో గుర్తింపు లభించినట్లుగా పేర్కొంటున్నారు. ఇక.. కేసీఆర్ నోటి నుంచి వచ్చిన వార్నింగ్ మొత్తం మైండ్ గేమ్ గా అభివర్ణిస్తున్నారు. మరి.. ఆయన వ్యాఖ్యలు ఏ మేరకు ప్రభావాన్ని చూపుతాయన్నది వేచి చూడాల్సిందే.

# కావలి కింగ్ ఎవరు..?




అమరావతి, నామినేషన్ల ఘట్టానికి టైం దగ్గర పడుతుండటంతో నెల్లూరు జిల్లాలో రాజకీయాలు రంజుగా మారాయి. అటు కావలి నియోజకవర్గంలో అయితే అభ్యర్థుల మాటలతూటాలతో ప్రచారం రోజురోజుకి పొలిటికల్ హీట్ పెంచుతుంది. మరోవైపు ఈసారి కావలిలో ముగ్గురు బలమై అభ్యర్థులు పోటీ పడుతుండడంతో ఈ ముక్కోణపు పోటీలో విజయం ఎవరిని వరిస్తుందన్న చర్చ రాజకీయ వర్గాలో జోరుగా సాగుతోంది. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనుండడంతో కావలి కింగ్ ఎవరనేది ప్రజల్లో ఉత్కంఠ రేపుతోంది.నెల్లూరు జిల్లా కావలి నియోజవర్గం లో ఎన్నికల దగ్గర పడుతుండడం రాజకీయం రసవత్తరంగా మారుతుంది. ఈసారి జరిగే ఎన్నికల్లో ఇక్కడ ముగ్గురు బలమైన అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. అభ్యర్థులు ప్రచారాల్లో తలమునకలై ఉ న్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈసారి కూడా వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోటీలో ఉన్నారు. ఈయన 2009 లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పుడు కావలి లో రాజకీయ అరంగేట్రం చేశారు. అప్పట్లో పీఆర్పీ అభ్యర్థిగా పోటీ చేసి. టీడీపీ అభ్యర్థి బీద మస్తాన్‌రావు చేతిలో ఓడిపోయారు. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.తరువాత రామిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. తదనంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలతో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్థాపించిన వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో చేరి 2014 ఎన్నికల్లో పోటీ చేసి టీడీపీ నుంచి మరోసారి పోటీ చేసిన అప్పటి ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావుపై స్వల్ప ఆధిక్యంతో గెలుపొందారు. అసెంబ్లీలో అడుగుపెట్టిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి 2014 లో టీడీపీ అధికారంలోకి వచ్చినా పార్టీ మారకుండా వైసీపీలోనే కొనసాగారు.2019 కూడా ముక్కోణపు పోటీ జరిగింది. వైసీపీ తరఫున రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ మరో సారి పోటీలో నిలిచి గెలుపొందారు. టీడీపీ అభ్యర్థిగా కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నుండి పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ పోటీ చేశారు. ఈ పోటీలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి 13 వేల మెజారిటీతో గెలుపొందారు. రెండవ స్థానంలో టీడీపీ అభ్యర్థి కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి 81వేల పై చిలుకు ఓట్లు తో రెండోస్థానం లో నిలిచారు. జనసేనపార్టీ తో రాజకీయ అరగ్రేటం చేసిన పసుపులేటి సుధాకర్ 10 వేల ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు.2014, 2019 లో విజయం సాధించిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హ్యాట్రిక్ విజయంపై కన్నేసి ముందుకుసాగుతున్నారు. అయితే ఈ సారి ఆయన గెలుస్తారా? లేదా? అన్న అన్న అనుమానాలు వైసీపీ వర్గాల్లోనే వ్యక్తమవుతున్నాయి 2019 లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన పసుపులేటి సుధాకర్ జనసేనకి రాజీనామా చేసి బీజేపీ లోకి వెళ్లి అతి కొద్ది కాలంలోనే ఆ పార్టీకికూడా రాజీనామా చేశారు. టికెట్ ఇస్తారు అని ఆశతో టీడీపీలోకి వచ్చినా దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి రెడీ అయి ప్రచారం చేసుకుంటున్నారు.ఇక టీడీపీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ ప్రచారంలో దూసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. అధికార వైసీపీపై ఉన్న వ్యతిరేకత, రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యేపై ఉన్న నెగిటివ్‌ని ను తనకు అనుకూలంగా మలుచునే ప్రయత్నాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ కావలి కింగ్ తానేనని ధీమాతో అన్ని వర్గాలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ట్రయాంగిల్ ఫైట్‌తో కావలి రాజకీయం ఒకసారిగా వేడెక్కడంతో పాటు రోజుకో మలుపు తిరుగుతుంది. రామిరెడ్డిపై వ్యతిరేకత వుందనే కారణంతో అభ్యర్థిని మారుస్తారనే ప్రచారం జరిగింది. కానీ ఆయన్నే వైసీపీ బరిలో నించడంతో పలువురు స్థానిక నేతలు ఆయనకు సహకరించడం లేదన్న టాక్ వినిపిస్తోంది.మరోవైపు టీడీపీలోనూ వర్గ విభేదాలున్నాయి. కావలి టీడీపీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, బీద రవిచంద్ర ఈ సీటును ఆశించి భంగపడ్డారు. ఆ క్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి ఇటీవల జగన్ సమక్షంలో వైసీపీలో చేరడంతో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అది తనకు ప్లస్ అవుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. అలాగే టీడీపీ నుంచి వైసీపీలో వెళ్లి రాజ్యసభ సభ్యత్వం దక్కించుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావుకు ఆ నియోజకవర్గంలోని మత్స్యకారులతో మంచి సంబంధాలున్నాయి.ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి టీడీపీని ఢీకొన్న పోతున్న ప్రతాప్ కుమార్ రెడ్డి ముచ్చటగా మూడో విజయం పై కన్నేశారు. అయితే ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయనపై 2019లో వైసీపీకి అధికారం వచ్చాక వ్యతిరేకత పెరిగిందన్న భావన రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతుంది. నిత్యం ప్రజల్లో ఉంటున్నప్పటికీ కావలి నియోజకవర్గ పరిధిలో చోటు చేసుకున్న వివిధ రాజకీయ ఘటనల నేపథ్యంలో ఎమ్మెల్యే వ్యవహార శైలిపై గతంలో స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉ న్నాయి. ఇదే విషయాన్ని రాజకీయ విశ్లేషకులు కూడా స్పష్టం చేస్తున్నారు.మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి గతంలో రామలక్ష్మణుల్లా కలిసి నడిచారు. ఆ తర్వాత వారిద్దరి మధ్య దూరం పెరిగింది. దాంతో సుకుమారుడు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. దానికి ఎమ్మెల్యేనే కారణమని అప్పట్లో సుకుమార్ రెడ్డి బహిరంగంగానే ఆరోపణలు చేశారు. అయితే ప్రస్తుతం వారిద్దరు మధ్య సయోధ్య కుదిర్చి సుకుమార్ రెడ్డిని తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. మరిద్దరి రామలక్ష్మణుల బంధం ఎంత వరకు కొనసాగుతుందనేది చర్చనీయాంశంగా మారింది.టీడీపీ అభ్యర్థిగా పోటీలో ఉ న్న కావ్య కృష్ణారెడ్డి గతంలో కాంగ్రెస్ నుంచి జలదంకి మండల ఎంపీపీగా పనిచేశారు. తరువాత సొసైటీ అధ్యక్షుడిగా పనిచేసి వైసీపీలో చేరారు.

# మానుకోటలో పాగా వేసేదెవరో

మహబూబాబాద్,మహబూబాబాద్‌లో ఇప్పుడు గట్టి పోటీ ఎదురువుతోంది. ఇక్కడ పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు గతంలో ఎంపిలుగా గెల్చినవారే. ఇక బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరిన ప్రొఫెసర్ సీతరామ్ నాయక్ గట్టి పోటీని ఇస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఎస్టిలకు రిజర్వ్ స్థానమైన మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో పోటీ రసవత్తరంగా మారనున్నది. బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి మాలోత్ కవితకు ఆ పార్టీ మరోమారు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అభ్యర్థిగా ఖరారయ్యారు. బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్‌ను పార్టీలోకి తీసుకొని బిజెపి తమ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ముగ్గురు కూడా నియోజకవర్గానికి పాత కాపులే కావడంతో పోటీ ఆసక్తి గొల్పుతున్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులుగా ఖరారు కావడంతో ఎన్నిక ఆసక్తి కలిగిస్తున్నది. అయితే హబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివాసీల ఆందోళన ప్రధాన పార్టీల అభ్యర్థులను కలవరపెడుతున్నది. అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్న తమను పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఈసారి కూడా అవకాశం ఇవ్వలేదంటూ ఆదివాసీలు ఆందోళన చేపడుతున్నారు. మూడు ప్రధాన పార్టీ లు ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు టికెట్లు కట్టబెట్టాయని ఆరోపిస్తున్నారు. ఈసారి తాము ఎన్నికల బరిలో నిలుస్తామని చెబుతున్నారు. ఈ పరిణామం రాజకీయ పార్టీలను కలవరపరుస్తున్నది. నియోజకవర్గం లో దాదాపుగా నాలుగు లక్షల ఓట్లు ఆదివాసీలవే ఉంటాయని చె బుతున్నారు. ఇప్పటికే కొందరు ఆదివాసీ నేతలు ఎన్నికల రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో మద్దతు కూడగడుతున్నారు. ఏ రాజకీయ పార్టీతో సంబం ధం లేకుండా ఎన్నికల బరిలో దిగుతామని చెబుతున్నారు. ఆదివాసీలు తెరమీదకు రావడంతో పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎన్నికల నాటికి ఎలాంటి పరిణామాలు ఉంటాయో చూడాల్సి ఉంది. 2009, 2014, 2019లో మూడుసార్లు జ రిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కోసారి ఎన్నికయ్యా రు. మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. అభ్యర్థిత్వాలు తేలడంతో పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉ న్నాయి ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు అసెంబ్లీలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటలుగా ఉన్న ఈ నియోజకవర్గాల్లో తెలంగాణ ఏర్పడ్డ తర్వాత టిఆర్ఎస్ జెండా పాతింది. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రెండుసార్లు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. హబూబాబాద్ పార్లమెంటుకు 2009లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎంపిగా ఎన్నికయ్యారు. కేంద్రంలో ఏర్పడ్డ యుపిఎ-2 లో బలరాం నాయక్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాం గ్రెస్ ద్వారా తెలంగాణ కోసం ఉద్యమించారు. 2014లో తెలంగాణ ఏర్పడిన త ర్వాత తొలిసారిగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుంచి టిఆర్ఎస్ విజయం దక్కించుకున్నది. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై టిఆర్ఎస్



అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రొఫెసర్ సీతా రాం నాయక్ విజయం సాధించారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపి సీతారాం నాయక్‌ను కాదని, టిఆర్ఎస్ అభ్యర్థిగా మాలోత్ కవితను అధిష్ఠానం బరిలోకి దించింది. అప్పటికే రాష్ట్రంలో టిఆర్ఎస్ హవా ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌పై ఆమె విజయం సాధించారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బలరాం నాయక్, బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపి కవిత, బిఆర్ఎస్ మాజీ ఎంపి సీతారాం నాయక్ బిజెపి నుంచి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. మూడు ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు వ్యక్తులే ఈసారి మళ్లీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు.ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఇన్చార్జిగా ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత కూడా తన ప్రచారాన్ని ప్రారంభించారు. మాజీ మంత్రులు రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ నుంచి నేతలు ఫిరాయిస్తున్నా కేడర్‌తో మమేకం అవుతున్నారు. బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ కూడా పార్టీ శ్రేణులు కలుపుకొని ప్రచారంలో పాల్గొంటున్నారు. ముగ్గురికి కూడా నియోజకవర్గంలో పట్టు ఉన్నప్పటికీ ఎవరికి వారే తమ పట్టును మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులు కూడా గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. ఒకరేమో సానుభూతి.. మరొకరేమో పార్టీ హవా? ఇంకొకరేమో బలీయమైన కేడర్ ఉందనే నమ్మకంతో ధీమాతో ఉన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీలో ఆరుచోట్ల కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఇది కూడా తనకు ప్లస్ అవుతుందని ఆయన భావిస్తున్నారు. బిజెపి అభ్యర్థి సీతా రాం నాయక్ మాత్రం ప్రధాని మోడీ హవాను నమ్ముకున్నారు. గతంలో టిఆర్ఎస్ ఎంపిగా పనిచేసినందున అప్పటి కేడర్ కూడా తనకు ఈ ఎన్నికల్లో సహకరిస్తుందని ఆయన అభిప్రాయప డుతున్నారు. మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కాంక్ష ప్రజల్లో బలంగా ఉన్నందున లాభిస్తుందని బిజెపి అంచనా వేస్తున్నది. బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత మాత్రం క్షేత్ర స్థాయిలో బలంగా ఉన్న కేడర్‌ను నమ్ముకుంటున్నది.

# జాడలేని రైతు మద్దతు...




న్యూఢిల్లీ :రైతులకు బీజేపీ గతంలో వాగ్దానం చేసిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ను మ్యానిఫెస్టో నుంచి తొలగించింది. అలాగే నిరుద్యోగ యువత ఆకాంక్షలను సైతం మ్యానిఫెస్టోలో పొందుపరచలేదు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 'సంకల్ప్ పత్ర్' పేరుతో 14 అంశాలతో కూడిన మ్యానిఫెస్టోను ఆదివారం నాడిక్కడ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నిర్మలా సీతారామన్, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో కలిసి ప్రధాని మోడీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ బీజేపీ ఆలోచన ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమేనని అన్నారు. బీజేపీ పాలనలో అభివృద్ధి, సంస్కృతి రెండింటికీ ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడించారు. మానవ కల్యాణం, ప్రపంచ హితం కోసం ఎప్పుడూ ముందుంటామన్నారు. దేశాభివృద్ధికి అవినీతి ఆటంకంగా మారిందన్నారు. నాలుగు స్తంభాలతో 'సంకల్ప్ పత్ర'కు పునాదులు వేశామని తెలిపారు. యువశక్తి, నారీశక్తి, గరీబ్, కిసాన్‌ను దృష్టిలో ఉంచుకుని దీనిని తయారు చేశామని వెల్లడించారు. దేశ యువత ఆకాంక్షలను తమ సంకల్ప్ పత్ర్ ప్రతిబింబిస్తున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

మ్యానిఫెస్టోలో ప్రధాన అంశాలు

వన్ నేషన్ వన్ ఎలక్షన్, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తామని పేర్కొంది. పెట్రోల్ ధరలు తగ్గిస్తామని, పెట్రోలు వినియోగాన్ని అవకాశం ఉన్నంత మేరకు తగ్గిస్తామంది. 2036లో ఒలింపిక్స్ దేశంలో నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామంది. ఉచిత రేషన్‌ను వచ్చే ఐదేండ్లు కూడా అందిస్తామంది. 70 ఏండ్లు పైబడిన వృద్ధులను ఆయుష్మాన్ భారత్‌లో చేరుస్తామని తెలిపింది. రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని, పేదలకు మూడు కోట్ల ఇండ్లు కట్టించి ఇస్తామని, వికలాంగుల ప్రత్యేక అవసరాలకనుగుణంగా ఇండ్ల నిర్మాణం చేపడతామని, సీనియర్ సిటిజన్లతో పాటు ట్రాన్స్‌జెండర్లకూ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేస్తామని, భవిష్యత్తులో పైపులైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామంది. సూర్య ఘర్ పథకం ద్వారా లబ్దిదారులు తమ ఇంట్లో తయారైన కరెంటును అమ్ముకోవచ్చని, ముద్ర పథకం కింద ఇచ్చే రుణాన్ని రూ.20 లక్షలు చేస్తామని, చిరు వ్యాపారులకు వడ్డీల బాధ తొలగిస్తామని పేర్కొన్నారు.వచ్చే ఐదేండ్లలో 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేస్తాం. పెద్ద సంఖ్యలో డెయిరీ సహకార సంఘాల సంఖ్య పెంపు, కూరగాయల సాగు, వాటి నిల్వ కోసం కొత్త క్లస్టర్లు, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగం, భారత్‌ను గ్లోబల్ న్యూటిషన్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు. "శ్రీ అన్న రకం పండించడం ద్వారా రైతులకు ఎంతో మేలు కలుగుతుంది. సముద్ర నాచు, ముత్యాల సాగు దిశగా మత్స్యకారులను ప్రోత్సహిస్తాం. భారత్‌ను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ వల్ల గ్రామాల ఆదాయం పెరుగుతుంది. నానో యూరియా వినియోగం మరింత పెంచుతాం" అని అన్నారు."భారత్‌ను ప్రపంచ పర్యాటక కేంద్రంగా మారుస్తాం. ఏజెన్సీల్లో పర్యాటకం ప్రోత్సహించి గిరిజనులకు మేలు చేస్తాం. 'సోషల్, డిజిటల్, ఫిజికల్ రంగాల్లో మౌలిక వసతులు పెంచుతాం. దేశంలో అనేక చోట్ల శాటిలైట్ పట్టణాలు నిర్మిస్తున్నాం. విమానయాన రంగాన్ని ప్రోత్సహించి లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాం. త్వరలో వందే భారత్ స్లీపర్, వందే భారత్ మెట్రో రైలు అందుబాటులోకి వస్తాయి. దేశం నలుమూలల బుల్లెట్ రైళ్లు తెస్తాం. దక్షిణ, ఉ త్తర, తూర్పు వైపు కూడా బుల్లెట్ రైలు మార్గాలు వేస్తాం. భారత్‌ను గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్ హబ్‌గా మారుస్తాం" అని పేర్కొన్నారు.

# ఆఫ్ఘనిస్థాన్‌లో భారీ వర్షాలు: 33 మంది మృతి

హైదరాబాద్ : ఆఫ్ఘనిస్థాన్‌లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. ఆకస్మికంగా సంభవించిన ఈ వర్షాల వల్ల పలు ఘటనల్లో 33 మంది మృతి చెందగా..మరో 27 మంది తీవ్రంగా గాయపడ్డట్టు తాలిబన్ ప్రతినిధి అబ్దుల్లా జనన్ సైక్ వెల్లడించారు. రాజధాని కాబూల్‌తో పాటు పలు ప్రావిన్సులను ఆకస్మిక వరదలు ముంచెత్తాయని తెలిపారు. దాదాపు 200 పశువులు చనిపోగా, 600కు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయని చెప్పారు. అలాగే వరదల కారణంగా దాదాపు 800 హెక్టార్ల వ్యవసాయ భూమి, 85 కిలోమీటర్ల కంటే ఎక్కువ రోడ్లు దెబ్బతిన్నాయి. పశ్చిమ ఫరా, హెరాత్, దక్షిణ జబుల్, కాందహార్ ప్రావిన్సుల్లో అత్యధికంగా నష్టం వాటిల్లిందని తెలిపారు. దేశంలోని 34 ప్రావిన్సుల్లో దాదాపు 20 ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఈ ప్రావిన్సుల్లో రానున్న రోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయని అక్కడి వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ హిమపాతం, కొండచరియలు విరిగిపడటంతో 25 మంది



మరణించారు. అఫ్ఘన్ తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో మార్పులను ఎదుర్కొంటోందని గతేడాది ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. శాస్త్రవేత్తలు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మరింత తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఆఫ్ఘన్ సిద్ధంగా ఉండాలని వార్నింగ్ ఇచ్చారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com